بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ　　نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ　　وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 05.09.2014 (Telugu)

**ప్రగతి సాధించే జాతులు ఉత్తమోత్తమును అన్వేషించును. సేవకులకు అథితులు కృతజ్ఞత తెలిపినట్లే నేను కూడ సేవలందించిన స్త్రీ, పురుషులందరికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అల్లాహ్ వారికి ప్రతిఫలము నొసంగి, వారి ఈ సేవను ఆమోదించుగాక! గతము కంటే ఎక్కువ సేవ చేయు అనుగ్రహము వారికి కల్గించు గాక!**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 05.09.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

సర్వ ప్రశంసలు అల్లాహ్‌కే. అల్లాహ్ కృపానుసారము తన శుభములతో మనకు లబ్ది చేకూర్చుచు గత వారము ఇంగ్లాండ్ వార్షిక సభ శాంతియుతముగా జరిగినది. దైవానుగ్రహముతో పాల్గొనువారు, ప్రపంచములో ఇతర చోట్ల కూర్చున్న వారందరు చూసి, లబ్ది పొందిరి. ఈ సారి చాలా మెరుగైన ఏర్పాట్లు చేయబడినవని భేటి అయ్యే ప్రతి వ్యక్తి అనుగా వ్రాసే అనేకులు వ్రాసిరి. ఉపన్యాసకుల ఉపన్యాసములు కూడ చాలా ఉత్తమ రీతిలో సిద్ధమైనవి. విద్య, ఆధ్యాత్మికతో కూడి యుండెను. సంప్రదాయానుసారము సభ తర్వాతి ఖుత్బాలో సభాసమయమున అవతరించిన దైవ శుభములు, అనుగ్రహములు, సహాయములను ప్రస్తావింతును. వచ్చిన అథితుల స్పందనలను కూడ ప్రస్తావింతును. సేవకులకు కృతజ్ఞతలు తెలిపెదను. ఏర్పాట్లలో గల లోపాలను ప్రస్తావింతును. ఈ విషయములనే నేడు ప్రస్తావింతును. సభా వాతావరణము ప్రతి సత్యస్వభావికునిపై మంచి ప్రభావము చూపును. అహ్మదీయులు తమ సభ శుభముల గురించి చెప్పే విషయములలో ఎంత వరకు నిజము, వాస్తవమున్నదని తెలుసుకొనుటకు కూడ పలువురు జమాఅతేతర, ముస్లిమేతర మిత్రులు పాల్గొందురు. పాల్గొనిన తర్వాత మాకు సభ గురించి చెప్పిన విషయముల కంటే అధికముగా మేమిక్కడ చూసినామని ఈ ఇతరులందురు. కొందరిపై ఇది ఎంత వరకు ప్రబావము చూపుననగా వారు బైఅత్ చేయుదురు. ఈ సారి కూడ రష్యా నుండి వచ్చిన ఇద్దరు అథితులు బైఅత్ చేసినారు. ఇంకా గోయిటెమాలా, చిలి, కోస్టారికా, అమెరికా దేశస్తులు కూడ సభలో బైఅత్ సందర్భమున బైఅత్ చేయలేదు. కాని అధికంగా ప్రభావితమై యుండిరి. పూర్తి సభను విని, నాతో భేటీ కూడ అయిరి. బైఅత్ చేయనందుకు మాకు చాలా విచారము గలదు, మా హృదయములు పూర్తిగా ఇటు వైపు ఆకర్షితమైనవని వారనిరి. మేము యదార్థమును, సత్యమును గుర్తించినాము. జమాఅత్‌పై అవతరించుచున్న అల్లాహ్ శుభములను చూసినాము. మేము కూడ ఇప్పుడు బైఅత్ చేయదలచితిమి. మా బైఅత్ తీసుకోగలరు అని అనిరి. కనుక ఇటువంటి 4 పురుషులు, 2 స్త్రీలు నిన్న జుహ్ర్ ప్రార్థన తర్వాత బైఅత్ చేసిరి. పాల్గొనిన వారి స్పందనలను నేను ఎలాగు ప్రస్తావింతును, కాని అంతకు ముందు అక్కడ బైఅత్ చేయక నిన్న బైఅత్ చేసిన వారి స్పందనలను మొదటగా ప్రస్తావింతును. ఉర్దన్‌కు చెందిన **ఖాదిర్ సమీ గారు** ప్రస్తుతము వ్యాపార నిమిత్తం గోయిటెమాలాలో వుంటున్నారు. ఇట్లనిరి. మన యజమాని హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మనలో పుట్టించగోరిన పరస్పర సోదరభావమును నేను ఈ సభలో

చూసినాను. సభ ఉత్తమ నిర్వహన, క్రమశిక్షణ, ప్రజల వినమ్రత, విశ్వసనీయత, పరస్పర సానుభూతి, సోదర భావములు నన్ను ప్రభావితము చేసినవి. విశ్వాసుల పరస్పర ప్రేమానురాగము, సోదరభావమును శరీరములో ఒక భాగమునకు ముల్లు కుచ్చుకోగా శరీరమంతా బాధించునుతో పోల్చబడిన హదీసు ఆచరణాత్మక దృశ్యమును నేనిక్కడ చూసితిని.

కోస్టారికా నుండి వచ్చిన వారిలో **హైదర్ సబీలియా** గారున్నారు. వారిట్లనిరి. అహ్మదియ్య సంఘ ఉన్నత ఏర్పాటు నన్ను చాలా ప్రభావితము చేసెను. విధులు నిర్వహించుచున్న అహ్మదియ్య సంఘపు ప్రతి సభ్యుడు వినమ్రతతో తన విధులను నిర్వహించుట నన్ను ఎంతో ప్రభావితము చేసెను. ప్రపంచములోని వివిధ దేశముల నుండి వచ్చిన వారితో కలిసి, అభిప్రాయాలను పంచుకొని నేను చాలా ఆనందపడితిని. సభలో పాల్గొని నిజమైన ఇస్లాం వైపు నా శ్రద్ధ మరింత పెరిగెను, వినమ్రత, విశ్వాసము బలపడెను. వర్తమాన ఖలీఫా ప్రసంగములు, ఉపదేశములు, మార్గదర్శనము ముస్లిములందరికి వర్తించును.

కోస్టారికా నుండే మరో స్త్రీ **దయానా నయామా** గారిట్లనిరి. సభలో పాల్గొనుట ఒక క్రొత్త అనుభవము. ప్రపంచములోని వివిధ దేశముల నుండి వచ్చిన విభిన్న జాతులు, వంశీయుల పరస్పర ప్రేమానురాగము నా హృదయమును ఎంతో ప్రభావితము చేసెను. ఈ వాతావరణము నాకు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును గుర్తు చేసెను. అహ్మదియ్య సంఘము ప్రగతి చెందును, దీని ద్వారా ఇస్లాం ప్రేమపూర్వక సందేశము వ్యాపించునను నమ్మకము నాకు గలదు. వారు కూడ నిన్న బైఅత్ చేసిరి. నేను చెప్పినట్లు గోయిటెమాలా, చిలి, కోస్టారికా నుండి వచ్చిన 4 స్త్రీ, పురుషులు బైఅత్ చేసిరి. అల్లాహ్ కృపానుసారము సభకు వచ్చిన వారు మంచి స్వభావముతో తిరిగా పోయిరి. లేదా మంచి ప్రభావము అతన్ని ఆకర్షించగా బైఅత్ చేసి, సంఘములో చేరినట్లు మనము ప్రతి ఖిలాఫత్‌లో చూసితిమి. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్య నిదర్శనము. ఇది ఖిలాఫత్‌తో అల్లాహ్ సహాయ సంకేతము. మనము చూచున్న విషయములు మానవ కృషితో అసంభవము. సభ వాతావరణము ఒక మౌన ప్రచారమని నేను గత ఖుత్బాలో కూడ చెప్పియుంటిని. ఇందులో పాల్గొను ప్రతి అహ్మది, సేవకుడు ఒక ప్రచారకుడగును. నిశ్శబ్దంగా పనులన్ని జరుగుచున్నవి, ఎలాంటి ఆందోళన లేదు, ఎక్కడ వివాదము లేదు, చిరునవ్వుతో అందరి ముఖాలు కనిపించినట్లు ఇతర అథితులు చూచెదరు.

సభ అథితుల స్పందనలను నేనిప్పుడు ప్రస్తావింతును. ఈ సారి కాంగోకన్సాసా నుండి **రాష్ట్ర శాసన సభ సభాపతి బందోనదోబూని ఫాయిన్తు వబోషేవా** గారు మొదటి సారి సభలో పాల్గొనిరి. 3 రోజుల సభ కార్యక్రమాలను మొత్తం సభాప్రాంగణములో కూర్చొని చూచుచు వినిరి. ప్రార్థనల సమయములలో కూడ సభాప్రాంగణములో వుండేవారు. అంతర్జాతీయ బైఅత్‌ను కూడ వారు చూసి వారిట్లనిరి. సంవత్సరాల నుండి పరిచయమున్న వారిలా ఇక్కడు ఒకరినొకరు కలుసుకుంటున్నారు. **బేనిన్ హెూమ్ శాఖ మంత్రి** తమ అభిప్రాయాలను ఇట్లు తెలిపిరి. సభను ప్రశంసించుటకు నా వద్ద పదములు లేవు. చాలా గొప్ప, క్రమశిక్షణతో కూడ సభ. ఉచితముగా సేవ చేయు సంఘ సభ్యుల అసాధారణ ఉత్తేజమును నేనిక్కడ చూసినాను. ఈ భావము అహ్మదియ్య సభ్యుని ఆత్మ ఆహారమైనది. అందుకే నేడు అహ్మదియ్య సంఘము ప్రగతి సాధించుచున్నది. ఒక ఖలీఫా లభించుటయే సంఘ అంతర్జాతీయ శక్తి రహస్యము. **యుగాండా రక్షణ మంత్రి డా॥ కస్పస్ చ్యూంగా** సభలో పాల్గొనిరి. సభ స్థితిని వర్ణించుట శక్తికి మించినది. 2 రోజులు సభ కార్యక్రమాలను చూసి, ప్రదర్శనను కూడ తిలకించిరి. వారు నాతో భేటి కూడ అయిరి. అన్ని చూసిన తర్వాత ఇట్లనిరి. ఇటువంటి

క్రమశిక్షణ ప్రపంచపు ఏ ఆర్మీ కూడ కల్గించలేదు. నైజేరియా నుండి వచ్చిన బృందములో ఒక **టెలివిజన్ డైరెక్టర్ ఇస్‌హాఖ్** గారుండిరి. వారిట్లనిరి. వార్షిక సభ ఏర్పాట్లన్ని అంతర్జాతీయ స్థాయి కలిగి యుండెను. విమానాశ్రయము నుండి సభ ముగిసే వరకు ఏర్పాట్లన్ని సర్వ విధాలా చాలా మంచిగున్నవి. సభ ఉపన్యాసములన్ని బాగున్నవి. నేను మొదటి సారి అంతర్జాతీయ బైఅత్ చూసినాను. చాలా ఉత్సాహపూరిత దృశ్యమది. ఈ దృశ్యము నా హృదయముపై చాలా గట్టి ప్రభావము చూపెను. వార్షిక సభ సమావేశాలలో ఖలీఫతుల్ మసీహ్ ఉపస్థితులై నప్పుడు ఈ దృశ్యము ప్రత్యేకంగా ఉత్సాహపూరిత, ప్రభావంతమగును. వేల సంఖ్యలో గల ప్రజలు తమ ఇమామ్ ముందు ఎటుల విధేయతతో కూర్చున్నారని నేను నా భావాలను అదుపు చేసుకోలేక కన్నీరు కార్చితిని. ఇటువంటి దృశ్యమును నేను జీవితములో ఎప్పుడు చూడలేదు. నైజేరియా నేష్నల్ మిర్రర్ పత్రిక ఉపసంపాదకురాలు **సకీనా లవ్వాల్** గారు వచ్చియుండిరి. వారిట్లనిరి. వార్షిక సభ ఇంగ్లాండ్‌కు రావడంతో జమాఅత్ ప్రతి సభ్యుడు పరస్పరము ప్రేమానురాగము కలిగివున్నాడని నాకు తెలిసినది. ప్రతి ఒక్కడు అనుక్షణం చిరునవ్వుతో ఇతరుల సహాయముకు సిద్ధముగా నుండును. **బెల్జియం నగర ఉప మేయర్** అయిన కౌన్సిలర్ పాల్గొని, ఇట్లనిరి. మేము మీడియాలో ఇస్లాం గురించి చూసిన దాని కంటే సభుకు వచ్చి పూర్తి విరుద్ధముగా చూచితిమి. మీరు ప్రవేశపెట్టినదే ఇస్లాం నిజమైన చిత్రము. ఇస్లాం బోధన చాలా ప్రేమపూర్వకమైనదను విషయములో ఎలాంటి సందేహము లేదు. ప్రచారము పొందుచున్న ఒక మిత్రుడు **శోబామ్ మీమద్** గారు బెల్జియం నుండి వచ్చి. ఇట్లనిరి. చాలా కాలము నుండి అహ్మదియ్య సంఘముతో పరిచయము గలదు. కాని మొదటి సారి అహ్మదీయుల సభలో పాల్గొన్నాను. సభలో గడిపిన 3 రోజులలో చూసిన దాని ప్రకారము ఇస్లాం నిజమైన చిత్రము అహ్మదియ్య సంఘమని అనుటలో సందేహము లేదు. ఇక్కడ నేను సాష్టాంగములో ప్రజలను విలపించుచు చూసినాను. దాని గట్టి ప్రభావము గలదు. మాల్టా నుండి ఒక పాత్రికేయుడు **ఈవాన్ బాతోలూ** గారొచ్చిరి. ఒక టి.వి కార్యక్రమములో ఆథిత్య పాత్ర పోషింతురు. 3 సం॥ల నుండి సంఘముతో సంబంధము గలదు. ఇంటర్‌వ్యూ తీసుకునే కోరిక వున్నందున వారు నా ఇంటర్‌వ్యూ కూడ తీసుకొనిరి. వారిట్లనిరి. 125 సం॥లలో ప్రపంచములోని 206 దేశాలలో అహ్మదియ్య సంఘము స్థాపించే విధముగా అభివృద్ధి సాధించుట నిశ్చయముగా దైవ సహాయము లేనిదే అసాధ్యమని నాకు స్పష్టముగా తెలిసినది.

ఫ్రంచ్ గయానా నుండి కూడ అహ్మదీ, అహ్మదియేతరులు సభకు వచ్చిరి. ఈ అథితులలో క్రైస్తవ మతస్తులైన చరిత్ర ప్రొఫెసర్ మిస్టర్ **థేరిఏటికోట్** గారు కూడ వుండిరి. సభలో పాల్గొనుటకు నన్ను ఆహ్వానించి నప్పుడు వీరెందుకు పిలుచుచున్నారో నాకు అర్థము కాలేదు. కొన్ని వీడియోలు కూడ నాకు చూపించిరి. నాకు చెప్పినను సభ ప్రాముఖ్యతను అంచనా వేయలేకపోతిని. కాని స్వయముగా సభలో పాల్గొనిన తర్వాత సంఘములో ఈ సభకు ఎంత ప్రాముఖ్యత గలదో, మొత్తం ప్రపంచానికి ఎంత ముఖ్యమైనదో నాకు అర్థమైనది. ప్రేమ అందరికి, ద్వేషము ఎవ్వరితో వద్దు అను నినాదము గల సభల అవసరము ప్రపంచానికి గలదు. ఇక్కడి నుండి బయటి నుండి కూడ ఈ సారి వివిధ పాత్రికేయులు అధికంగా వచ్చియుండిరి. ఒక హిందు స్త్రీ జర్నలిస్ట్ ఇట్లనిరి. ముస్లిములు చాలా భయంకరముగా నుందురు, నీవు ఏమైనావో తెలియకుండానే నిన్ను హతమార్చుదురు. అందుకే నీవు వారి సభకు వెళ్ళకని నా తల్లి నాకు చెప్పెను. కాని నేను నా తల్లి మాటను వినలేదు. నాకిక్కడ ఎదురైన అనుభవమును బట్టి అహ్మదీయులు మన కంటే ఎక్కువ శాంతి గలవారు, వారి బోధన, మాటలు ఎంత మధురమైనవో నీవు కూడ వెళ్ళి చూడవలెనని నేను నా తల్లికి తెలిపెదను. నేను ఈ సభ నుండి దూరముండక

పోవడం కృతజ్ఞతాంశమే. **మరో జర్నలిస్ట్** ఇట్లనెను. నాకిక్కడ లభించినంత గౌరవము ఎన్నడు చర్చిలో కూడ లభించలేదు. ఖజాకిస్తాన్ నుండి వచ్చిన సంఘమేతర మిత్రుడు **ఆర్తినేఫ్** గారిట్లనిరి. నేను హృదయపూర్వకముగా ఖలీఫతుల్ మసీహ్, అహ్మదియ్య సంఘమునకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. వారు నన్ను ఈ సభకు ఆహ్వానించి, మాట్లాడే అవకాశము కల్పించిరి. మీ సంఘ నినాదము ప్రేమ అందరితో ద్వేషము ఎవ్వరితో వద్దు అనేది నాకు అన్నిటి కంటే ఎక్కువ నచ్చినది. ఉగ్రవాదము, మత విద్వేషము ఉన్నత దశకు చేరుకుంటున్న ఈ కాలములో మానవజాతి సంబంధమైన పనులను ఇస్లాం ఆరంభము నుండే బోధించిన కాంతితో మరల ప్రకాశింప జేయుటకు అహ్మదియ్య సంఘము కృషి చేయుచున్నది. సీరాలియోన్ నుండి వచ్చిన బృందములో ఇంటర్ రిలీజియస్ కౌన్సిల్ సీరాలియోన్ జనరల్ సెక్రెటరి **డా॥ ఉస్మాన్ ఫోఫా** గారు వచ్చియుండిరి. విశ్వవిద్యాలయంలో సైన్స్ విభాగపు అధిపతి సీరాలియోన్ ముస్లిం కాంగ్రెస్ జనరల్ సెక్రెటరి అయిన **ప్రొఫెసర్ కరీం** గారు వచ్చిరి. దేశ రాజధాని ఫ్రీ టౌన్‌లో గల అధికార పార్టీ చైర్మన్ అయిన **ఎంబూ బంగోరు** గారు వచ్చి, అల్లాహ్ కృపానుసారము బైఅత్ కూడ చేసిరి. భేటి సమయమున వారిట్లనిరి. వార్షిక సభ కార్యక్రమమును సీరాలియోన్ టి.వి. ప్రత్యక్షప్రసారము చేసినది. దేశ అధ్యక్షుడు కూడ సభ ప్రసారాలను వీక్షించిరి. ఈ సారి ట్రినిడాడ్, టోబాగు మినిస్టర్ ఆఫ్ లీగల్ అఫైర్ మిస్టర్ **ప్రకాశ్ రమాదార్** కూడ పాల్గొని ఇట్లనిరి. సంఘ సభ్యులకు ఖలీఫతుల్ మసీహ్‌తో గల ప్రేమను మానవుడు పదములలో వ్యక్తపరచలేడు. సభలోని ప్రతిది గొప్పగా నుండెను. ఈ సంఘము మానవ సృష్టి కాదు, దీని వెనుక దైవ హస్తమున్నదని అక్కడ సేవ చేయువారి వినమ్రత, ఉత్సాహము సాక్ష్యమిచ్చుచుండెను.

క్రోయేషియా నుండి 9 వ్యక్తులతో కూడిన బృందము పాల్గొనెను. వీరిలో **5 కేథలిక్ స్త్రీలుండిరి**. వారిలో 4 విశ్వవిద్యాలయ **విద్యార్థినులు** కాగా ఒకరు మ్యూజియం విభాగపు హెడ్ వుండిరి. ఇంకా నలుగురు పురుషులండిరి. అరబిక్ సెంటర్ డైరెక్టర్ **అలి బేగోవిచ్** ఇట్లనిరి. నేను ప్రపంచపు వివిధ దేశాల అనేక సభలలో పాల్గొన్నాను. కాని అహ్మదియ్య సభలో పిల్లలు ఏ వినమ్రత, విశ్వాసముతో సేలందించిరో ఆ దృశ్యమును నేనెక్కడ చూడలేదు.

జోజ్ ఘరబ్ విశ్వవిద్యాలయములో ప్రపంచ ధర్మములను అభ్యసించుచున్న **రుకున్ మాయిఅ** గారిట్లనిరి. వారు నాతో కొన్ని ప్రశ్నలడిగి, ఇట్లనిరి. ఈ ప్రశ్నల జవాబుతో నేను పూర్తిగా సంతృప్తి చెందినాను. ఇతర ముస్లిములు కూడ ఖలీపతుల్ మసీహ్‌తో మార్గదర్శనము తీసుకున్నచో అనేక సమస్యలు శాంతియుతంగా పరిష్కారమగును. క్రోయేషియా ఆంగ్లము, ఫ్రెంచ్‌లో మాస్టర్ విద్యార్థిని **రూమాటా** వివిధ మత పెద్దలు, శాంతి స్థాపన గురించి ప్రశ్నలడిగిరి. సమాధానముతో నాకు పూర్తి తృప్తి కలిగినదని అనిరి. **గేరీ గోతు** హేటీలో **మినిస్ట్రి ఆఫ్ కల్చర్ డైరెక్టర్** గారు సభలో పాల్గొని, ఇట్లనిరి. హేటీ దేశము నుండి మొదటి సారి అహ్మదియ్య సంఘ సభలో ఒకరు పాల్గొన్నారు. ఈ సభలో పాల్గొని నాకు చాలా సంతోషము కలిగినది. మీ క్రమశిక్షణ చూసి అహ్మదియ్య సంఘము ప్రపంచము కొరకు ఒక ఆదర్శమని నిస్సంకోచంగా చెప్పగలను.

ఒక క్రొత్త ముస్లిం అయిన ఈవాన్ వారన్ వారి క్రొత్త పేరు **హంజ రషీద్** బేలీస్ నుండి వచ్చిరి. ఇట్లనిరి. సభ జరగిన ఈ 3 రోజులు నాకు సంఘపు విశాలత తెలిసినది. ఈ సభ ఏర్పాట్లు, వ్యవస్థ ఒక మాంత్రికముగా నుండెను. నా (హుజూర్) ప్రసంగాల సమయములో ఒక విచిత్ర భావము కలిగేది, ప్రతి పదముపై కన్నీరు వచ్చేది. నేను నా భావాలను వ్యక్తపరచలేను. అంతర్జాతీయ బైఅత్ దృశ్యము కూడ మాంత్రికమైన, ప్రభావంతముగా నుండెను. నిస్సందేహంగా సభలో పాల్గొనిన తర్వాత గతము కంటే ఎక్కువ నేను అల్లాహ్‌కు

చేరువైనాను. **ఆఫ్రో అమెరికా స్త్రీలు** నాకు తమ స్వప్నము చెప్పిరి. నేనిట్లు స్వప్నము చూచితిని. నేనొక అందమైన మస్జిదులో ప్రార్థన చేయుచున్నాను. ఆ మస్జిద్ చాలా విశాలము, పొడవుగా నున్నది. అక్కడ నేను గుర్తు పట్టిని వారనేకులున్నారు. ప్రతి సారి నేను వేరే దేశములో వున్నట్లు భావించుచుంటిని. ఈ సభలో పాల్గొనిన తర్వాత నాకు నా స్వప్నపు సారాంశము తెలిసినది. ఇక్కడ వివిధ దేశస్తులు ఒక్కటై పెద్ద సంఖ్యలో ప్రార్థన చేయుదురు. సంపూర్ణ విధేయతతో సరైన ముస్లిముగా జీవితము గడిపే అనుగ్రహము కలిగించాలని అల్లాహ్‌తో దుఆ చేయుచున్నాను. మెక్సికో నుండి క్రొత్తగా బైఅత్ చేసిన **బషీర్ కోయాసు** గారిట్లు తెలిపిరి. ప్రపంచములోని వివిధ దేశస్తులు వర్తమాన ఖలీఫాతో నిరుపమాణ ప్రేమానురాగము కలిగి యుండిరి. సభ సేవకులు అథితులకు ఎంతో ఉత్సాహముగా సేవ చేయుచుండిరి. నిజమైన ఇస్లాం చిత్రమును ప్రపంచమునకు చూపుచున్న సాటిలేని జమాఅత్ అహ్మదియ్య జమాఅతే. మెక్సికో నుండి క్రొత్తగా బైఅత్ చేసిన **ఇమామ్ ఇబ్రాహీం** గారు తన 70 అనుచరులతో సంఘములో చేరిరి. అనన్య శుభములు, అనుగ్రహములు సభ రోజులలో అవతరించుచున్నట్లు నేను భావించితిని. ఖిలాఫత్ నీడలో ప్రపంచ వివిధ జాతులు, రంగుల వారు ప్రేమ, సోదరభావముతో సంపూర్ణులై వున్నారు. వర్తమాన ఖలీఫా ప్రసంగములతో విద్య పెరగడమే కాక ఆత్మ తృప్తి కలిగినది. పానామా నుండి **గ్రేగో రేవుగోన్జ్ యలీజ్** ఇట్లందురు. వార్షిక సభ ఇంగ్లాండ్‌లో విభిన్న వ్యక్తుల సామూహిక వ్యవస్థ ప్రేమానురాగము నన్ను చాలా ప్రభావితము చేసెను. ప్రతి వ్యక్తి ఇతరునిని మనసారా ప్రేమించునట్లు నేను చూచితిని. మా జీవితములో ఆధ్యాత్మిక విప్లవము సృష్టించిన ఈ సభ ఆదర్శవంతమైనది. 2008లో బైఅత్ చేసిన ఒక మిత్రుడు మిస్టర్ **దేయుఆబ్బు** ఫ్రెంచ్ గయానా నుండి సభలో మొదటి సారి పాల్గొని, ఇట్లనిరి. నేను జన్మతః ముస్లిమును. ఫ్రెంచ్ గయానా నుండి నేను మొట్టమొదటగా అహ్మదియ్య సంఘమును స్వీకరించితిని. కాని నేడు సభలో పాల్గొని నిజమైన ఇస్లాం అహ్మదియ్య సంఘమే అని తెలుసుకొంటిని. అహ్మదియ్య సంఘ వాస్తవము, ఖలీఫా ప్రాముఖ్యత నాకు నేడు తెలిసినది.

సెనిగాల్‌కు చెందిన ఒక మిత్రుడు **అబ్దుఫాల్** గారు బెల్జియం నుండి వచ్చి, ఇట్లనిరి. బెల్జియంలో అహ్మదియ్య మస్జిద్ వెళ్ళగా అక్కడ ఎంతో ప్రేమానురాగము పొందినాను. ఇక్కడ కూడ నేను అహ్మదీయులలో ప్రేమానురాగమునే చూచితిని. ఈ ప్రేమపూర్వక, సోదరభావ వాతావరణముతో నేను చాలా ప్రభావితమైనాను. ఫల్వాయిన్ ఒక మిత్రుడు **యోల్ ఓలాయా** గారిట్లనిరి. నేను అన్వేషించుచున్నది సభలో పాల్గొనడంతో నాకు లభించినది. ఇక ముందు నేను నా జీవితము అహ్మదీయునిగానే గడుపుదును. ఇన్షాఅల్లాహ్. మాలి నుండి **డా॥ కాయితాముల్లాహ్** గారిట్లనిరి. సభ మధ్యలో గల నా భావాలు జీవితములో మొదటి సారి కలిగినవి. మొదటి సారి ఇక్కడికి వచ్చినాను. భవిష్యత్తులో సదా సభలకు వత్తుననే సంకల్పముతో తిరిగి పోవుచున్నాను.

ఈ సారి కేంద్ర ప్రెస్ బృందము, యు.కే. ప్రెస్ చాలా మంచిగా పనిచేసెను. ఇప్పుడు మొదటి సారి సభ మెరుగ్గా ప్రసారమైనది. అహ్మదియ్య నిజమైన ఇస్లాం సందేశము ప్రపంచమునకు చేరినది. కేంద్ర ప్రెస్ టీమ్ వలన ఇతర దేశాల నుండి కూడ ప్రతినిధులు వచ్చిరి. నేను స్పందనలు తెలిపినట్లు వారు కూడ మంచిగా స్పందించిరి. యు.కేలోనే 13 మిలియన్ ప్రజలకు సందేశము అందినది. ఇంకా వ్యాసములు, వార్తలు వ్రాయుచున్న వారి విషయము తెలియలేదు. సుమారు 12,13 మిలియన్ ప్రజలకు నిజమైన ఇస్లాం సందేశము, బోధన అందినట్లు అంచనా. అల్లాహ్ కృపానుసారము ఎం.టి.ఏ కూడ సభ కార్యక్రమాలను మనవారికి, ఇతరులకు అందజేయుటలో గొప్ప పాత్ర పోషించును. దీని ద్వారా సభ ప్రసారాలను చూసిన అహ్మదీయులు సంతోషము,

కృతజ్ఞతలు తెలుపగా ఇతరులు కూడ మంచి స్పందనలు తెలిపినారు. జమాఅతేతర అరబ్బులు కూడ ఈ సారి ప్రపంచమునకు అవసరమున్న నిజమైన ఇస్లాం ఇదే, ముస్లిం సమాజమునకు అవసరమున్న ఇదే నిజమైన ఖిలాఫత్ వ్యవస్థ అను మంచి స్పందనలు పంపిరి.

**కమాసి ఘానా నుండి ఒక అహ్మదియేతర మిత్రుడు** ఇట్లు వ్రాసెను. నేను జమాఅత్ గురించి చాలా వినియుంటిని. కాని ఘానా టి.విలో మీ కార్యక్రమము చూసి ఆశ్చర్యమునకు గురైతిని. మాకు మా స్థానిక ఇమామ్ చెప్పిన విషయములన్ని అబద్ధములే. ఈ విధముగా అందమైన రీతిలో ఇస్లాం నిజమైన బోధను ప్రవేశపెట్టుచు, ఉగ్రవాదదత్వమును ఖండించుచు ఒక సంఘమును మొదటి సారి చూసితిని. **సీరాలియోన్ నుండి ఒక క్రైస్తవ మిత్రుడు** ఇట్లు వ్రాసెను. మీ సభా కార్యక్రమములు నా కొరకు ఎంతో శుభముగా ఋజువైనవి. నేను సభ ప్రత్యక్ష ప్రసారముతో చాలా ప్రభావితమైతిని. కృతజ్ఞతలు. సీరాలియోన్ నుండి ఒక అహ్మదీ మిత్రుడు **అల్‌హాజ్ అలి ఇమామె** ఇట్లనిరి. నేను నా పొరుగువారిని సభను వీక్షించడానికి ఇంటికి ఆహ్వానించి యుంటిని. సీరాలియోన్‌లో అధికులు సభ ప్రత్యక్ష ప్రసారమును వీక్షించినట్లు నేను చూసితిని. **అబూబకర్ ఖౌన్తె** ఇట్లనిరి. ఎంతో అద్భుతమైన సభ. అల్లాహ్ ఈ సంఘమును ప్రపంచమంతటా వ్యాపింపజేయుగాక!

పైన ప్రస్తావించిన ప్రెస్ వేరు ఈ మీడియా వేరు. ఎం.టి.ఏ ప్రత్యక్ష్య ప్రసారమును ఇంటర్నెట్ ద్వారా ముగింపు రోజు 3 లక్షల 30 వేల మంది చూసిరి. ఎం.టి.ఏను చూసిన వారి సంఖ్య వేరే.

ప్రతిస్పందనలు, కవరేజ్ స్థితిని మీరు వినిరి. ఈ విషయములన్ని ఇంకా ముందుకు వెళ్లడానికి కారణము కావలెను తప్ప చాలా పొందితిమని ఆనందపడి కూర్చోవడానికి కాదు. ప్రగతి సాధించే జాతులు ఉత్తమోత్తమును అన్వేషించును. సేవకులకు అథితులు కృతజ్ఞత తెలిపినట్లే నేను కూడ సేవలందించిన స్త్రీ, పురుషులందరికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అల్లాహ్ వారికి ప్రతిఫలము నొసంగి, వారి ఈ సేవను ఆమోదించుగాక! గతము కంటే ఎక్కువ సేవ చేయు అనుగ్రహము వారికి కల్గించు గాక! బాహ్య సేవే కాక ఇస్లాం నిజమైన ఆత్మను వారిలో పుట్టించు గాక! వీరిని, పాల్గొనిన, సేవ చేసిన వారందరిని యదార్థమైన, నిజమైన అహ్మదీ చేయుగాక! **(ఆమీన్)**

☼☼☼☼☼

*Summary: Majlis Ansarullah Bharat, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)

*To,*

..........................................................................................

..........................................................................................